
ప్రజాశక్తి
బుధవారం 6 ఆగస్టు 2025




ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

కార్పొరేషన్‌పరిధిలోని అనధికార లేఔట్ లో ప్లాట్ల యజమానులకు చట్ట బద్ధహక్కులు కల్పించే ఎల్.ఆర్.ఎస్ పథకం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో "నక్ష సర్వే ప్రోగ్రాం, ఆంధ్రప్రదేశ్ అనధికార లే అవుట్లు – ప్లాట్ల క్రమబద్ధీకరణ" అంశాలపై ప్రజాప్రతినిధులు, ఎల్టీపీలు, బిల్డర్లకు అవగాహన సదస్సును టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనధికార లేఔట్ లోని ప్లాట్ల యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం క్రమబద్ధీకరణ పథకం ఎల్.ఆర్.ఎస్ 2020 ను సవరిస్తూ ప్రభుత్వం తాజాగా జీవో నెంబర్ ఎం.ఎస్.నెం 134 రు, తేదీ 26-07-25 ప్రకారం ఉత్తర్వులను జారీ చేసిందని మేయర్ తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ మెంబర్లు చల్లా నరసింహారావు, షేక్ జమీల్, కార్పొరేటర్లు, శ్రీధర్,సిటీ ప్లానర్ హిమబిందు, బిల్డర్లు, లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారులు

అక్రమ అరెస్టులకు భయపడం..

కరేడులో పోలీసుల తీరుపై సిపిఎం నాయకుల ఆగ్రహం -అక్రమ అరెస్టులకు ఖండన

ప్రజాశక్తి -ఉలవపాడు

కరేడులో ముగ్గురు ఉద్యమ కారులను ఉలవపాడు పోలీసులు అక్రమంగా అరెసు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కూటమిలో ఇండోసోల్ కంపెనీ కోసం ప్రభుత్వం చేపట్టిన భూసర్వే రద్దు చేయాలని కోరుతూ 45 రోజులుగా అక్కడ ఉద్యమం జరుగుతోంది.. రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులు, ప్రజలు పోరాటం చేస్తున్నారు. ఓ వైపు ఉద్యమం సాగుతుండగా మరో వైపు ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా సర్వే నిర్వహిస్తుంది. కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురంలో గిరిజన కాలనీ తొలగించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. గుట్టుచప్పుడు కాకుండా సర్వే చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉద్యమకారుల సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ. పుల్లయ్య, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి.వెంగయ్యలు ఆ గ్రామానికి వెళ్లారు. సర్వే నిలుపుదల చేయాలని కోరుతున్న క్రమంలోఉలవపాడు సిఐ, ఎస్ఐ, 20 మంది పోలీసులతో అక్కడకు వచ్చి నాయకులను అరెస్ట్ చేశారు. 30 యాక్ట్ అమలు జరుగుతోన్న సమయంలో ఇలా వచ్చారనే నేపంతో వారికి ఉలవపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై నాయకులను విడుదల చేశారు. సిపిఎం నేత కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను బలవంతంగా అక్రమ అరెస్టులు చేయిస్తుందని దీనికి భయపడేదిలేదని ఉద్యమకారులు అన్నారు.కరేడులో ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతోన్న సమయంలో భయభ్రాంతులను చేయడానికి ప్రభుత్వం దమనకాండకు దిగుతుందన్నారు. కరేడు గ్రామంలోని రామకృష్ణాపురంలో గ్రామరెవెన్యూ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఇంటింటికి సర్వేపేరుతో ప్రజల నుంచి డాక్యుమెంట్లు అడుగుతున్నారని, ప్రజల నుంచి బలవంతంగా తీసుకుంటున్నారని, సర్వే అవసరం లేదు. అధికారులకు డాక్యుమెంట్లు ఇవ్వొద్దని, చెప్పినా తమను బలవంతంగా అరెస్ట్ చేశారన్నారు. అరెస్టులతో కరేడు ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. నాయకుల అక్రమ అరెస్ట్‌లను సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం. మోహన్‌రావు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వరు, సిపిఎం, ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రగా ఖండించారు.



నాయకులకు నోటీసులు అందజేస్తున్నఎస్ఐ

పోరాటాలతోనే మహిళా హక్కులు సాధ్యం

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి



మహాసభలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

పోరాటాలతోనే మహిళా హక్కులు సాధించవచ్చని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో కొత్తూరు షాదీమంజిల్‌లో రెండవ రోజు మంగళవారం నిర్వహించిన 16వ జిల్లా మహాసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా మాజీ జిల్లా కార్యదర్శి జక్కా పార్వతమ్మ తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు సంవత్సరాల పాలనకు గాను ఐద్వా భవిష్యత్తు కర్తవ్యాలుగా మహాసభలు దోహదపడతాయన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో బియ్యం, చక్కెర తప్ప మిగతా ఏవీ పంపిణీ చేయడం లేదని, 14 రకాలైన నిత్యావసర సరుకులు పంపిణీ చేసే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి ఐద్వా కృషి చేస్తుందన్నారు. ఐద్వా మహిళల అభివృద్ధి కోసం హక్కుల సాధనకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో మూడు లక్షల మంది, జిల్లాలో 5వేల మంది మహిళలు సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంఘం ఐద్వా అన్నారు. దేశంతో పాటు రాష్ట్రంలో పసిపిల్లలపై, మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు మితిమీరిపోతున్నాయన్నారు. జిల్లాలో విద్యా వైద్యం స్థానిక సమస్యలపై, సమానతల కోసం అనేక కార్యక్రమాలు ఐద్వా నిర్వహిస్తుందన్నారు. ఆదివారం ఐదేళ్ల పెరిగిపోతున్న మద్యం, మత్తు పదార్థాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. హింసలేని సమాజం కోసం, మహిళలను చైతన్య పరిచేందుకు ఐద్వా అనేక పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాధ్యాయ, బ్యాంకు, ఎల్ఐసి తదితర మధ్యతరగతి ఉద్యోగ మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాడుతుందన్నారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు, కార్యక్రమాలు రూపొందిస్తున్నందుకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నారు.

ఐద్వా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

అనంతరం జిల్లా 16వ ఐద్వా మహాసభలు ముగింపులో భాగంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా పి.శివకుమారి, కార్యదర్శిగా షేక్ మస్తాన్ బీ, సహాయ కార్యదర్శిగా కే పద్మ, ఉపాధ్యక్షురాలిగా ఎమ్‌డి సుబ్బమ్మ, సహాయ కార్యదర్శిగా షేక్ షాహి నాబేగం, ఉపాధ్యక్షురాలిగా షేక్ షంషాద్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ సుజనా, కోశాధికారిగా షేక్ మున్వర్ సుల్తానా, ఉపాధ్యక్షురాలిగా ఎం పద్మమ్మ, ఉపాధ్యక్షురాలిగా విజయమ్మ, సహాయ కార్యదర్శిగా ఎం.ప్రమీల ఎన్నికయ్యారు.



ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి శివకుమారి, ఎస్‌కె మస్తాన్ బీ

చెట్లు నరికివేతపై కేసు నమోదు

తోటపల్లిగూడూరు :పక్కపొలంలో అక్రమంగా ప్రవేశించడమే కాకుండా దౌర్జన్యంగా చెట్లను నరికి వేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలం పాపిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన గంగపట్నం రాఘవరెడ్డి పొలంలో చిన్నచెరుకూరు గ్రామానికి చెందిన మాగుంట రవి కుమార్ రెడ్డి, పాపిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కదురు పెంచలయ్య, బాల వెంకట శేషయ్యలు గత నెల 4 వ తేదీన రాఘవరెడ్డి పొలములోనికి దౌర్జన్యంగా ప్రవేశించడమే కాకుండా అందులోని వేప చెట్లు, తాటి చెట్లను అక్రమంగా నరికి తీసుకెళ్లారు. ఈ మేరకు బాధితుడు రాఘవరెడ్డి అన్న గంగపట్నం రంగారెడ్డి పో లీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రవికు మార్ రెడ్డి, పెంచలయ్య, బాలవెంకట శేషయ్యలతో పా టు చెట్లు నరికేందుకు వచ్చిన కూలీలు తమ్మిశెట్టి నాగ రాజు, హరి ప్రసాద్ లపై వివిధ సెక్షన్ల కింద కేసులు న మోదు చేశారు. ప్రస్తుతం పరారీలో వున్న నిందితుల కో సం పోలీసులు గాలిస్తున్నారు.

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :రక్త ప్రసరణ వ్యాధుల నివారణపై మెడికోవర్ వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం మెడికోవర్ వైద్యశాలలో రోగులకు రక్త ప్రసరణ సమస్యలపై అవగాహన కల్పించి, కాళ్ళు, వేళ్ళు కోల్పోకుండా ప్రజలను రక్షించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు., వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం ఆగస్టు 6న జాతీయ రక్త ప్రసరణ వ్యాధుల అవగాహన దినోత్సవం (నేషనల్ వాస్కులర్ సర్జరీ డే) నిర్వహిస్తోంది. ఈ రోజున, ఈ వ్యాధుల గురించి, వాటి నివారణ మార్గాల గురించి ప్రజలకు తెలియజేస్తారు. ప్రముఖ వాస్కులర్ ఎండోవాస్కులర్ సర్జన్ డా. వై. సుదర్శన్ రెడ్డి , కన్సల్టెంట్ వాస్కులర్ ఎండోవాస్కులర్ సర్జన్ మాట్లాడుతూ రక్త ప్రసరణ ఎందుకు తగ్గుతుంది?..రక్త ప్రసరణ తగ్గడానికి ప్రధానంగా కారణాలను వివరించారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి..

విద్యుత్ భవన్ ఎదుట వామపక్షాలు ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :స్మార్టు మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు విద్యుత్తు భవన్ ఎదుట ధర్నా చేపట్టారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, మాజీ కార్యదర్శి రామరాజు, ఎస్‌యుసిఐ నాయకులు బసవరాజు, న్యూ డెమోక్రసి నాయకులు యానాదయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు రాంబాబు, పలువురు వామపక్షపార్టీల నాయకులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ పాత మీటర్లు బాగా పనిచేస్తున్నా వాటిని తొలగించి అదాని కంపెనీకి సంబంధించిన, భారీగా లాభాలను చూపించే స్మార్టుమీటర్లు బిగించి ప్రజలపై భారాలు మోపే ప్రయత్నం విధానంలో భాగంగా నేడు స్మార్టు మీటర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వీటిని ఎటువంటి పరిస్థితుల్లో ఏర్పాటు చేయరాదని, ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ స్మార్టు మీటర్లు బిగించడం వల్ల ప్రజలు విద్యుత్తు చార్జీలను ముందుగానే చెల్లించాల్సి వస్తుందన్నారు. వాటి వల్ల ప్రజలపై ఎటువంటి ఆర్థిక భారాలు పడుతున్నాయో ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఉదయం విద్యుత్తు వినియోగానికి ఒక రకంగా, మద్యాహ్నం విద్యుత్తు వినియోగానికి ఒక రకంగా, రాత్రి సమయంలో విద్యుత్తు వాడకానికి మరో రకంగా ఛార్జీలు వసూళ్లు చేయడం సరికాదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్మార్టు మీటర్ల ఏర్పాటు చేసే ఆలోచన ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో వామపక్షపార్టీలు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాయన్నామన్నారు. అనంతరం స్మార్టు మీటర్లు బిగించడాని తక్షణమే నిలిపివేయాలని కోరుతూ విద్యుత్తు శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.



విద్యుత్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న వామపక్షాలు

ఉమ్మడి సర్వీసు రూల్స్ కోసం ఉద్యమం : ఫ్యాప్టో

ప్రజాశక్తి-నెల్లూరు : ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు కోసం ఫ్యాప్టో ఉద్యమ కార్యాచరణ చేపడుతుందని ఫ్యాప్టో ఛైర్మన్ కంచర్ల మధుసూదనరావు అన్నారు. మంగళవారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఫ్యాప్టో ఛైర్మన్ కంచర్ల మధుసూదన రావు అధ్యక్షతన ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధనకు ఫ్యాప్టో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయడం కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టడానికి వివిధ సంఘాల నాయకులు వారి వారి రాష్ట్ర సంఘ నాయకులతో సంప్రదించి నెల్లూరు జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అజెండా అభిప్రాయాలను తెలిపారు. జిల్లాలో ప్రారంభించిన ఉద్యమ స్ఫూర్తిని రాష్ట్రస్థాయిలో రగిలించేందుకు వారి సహకారాన్ని సన్నద్ధతను రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వం తెలిపి రాష్ట్ర స్థాయి కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చుట్టాలన్నారు. అందులో భాగంగా ప్రభుత్వ మేనేజ్మెంట్ లోని స్కూల్ అసిస్టెంట్లను విద్యాశాఖ అధికారులుగా నియమించిన ప్రభుత్వ ఉత్తర్వు లను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ రాష్ట్ర నాయకులకు తెలియజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బి టి ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవ కోటేశ్వరరావు, కో ఛైర్మన్లు పి మురళీకష్ణ, మాసా ప్రసాద్ డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ కే నరసింహులు, జి హజరత్, ఎం పిచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నాయకులు

ప్రభుత్వమే ఆశాలకు రికార్డులు అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తియినప్పటికీ జీఓలిచ్చే పరిస్థితి లేదని, ఆశా వర్కర్లకు రికార్డులు ప్రభుత్వం అందజేయాలని, మెటర్నటి సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ పొదలకూరు శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం పొదలకూరు ప్రాంతంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో 9 డిమాండ్లతో కూడిన ఒప్పంద జీఓలను చేసిందన్నారు. ప్రస్తుత ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. సిఐటియు కార్యదర్శి అల్లాడి గోపాల్, పొదలకూరు మండల కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ఆశాలకు పని భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని సంక్షేమ పథకాలు ఇవ్వాలని రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కే లక్ష్మి, లత, శారద, ఎస్ కే కతీజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షులుగా మనోహర్ ,అధ్యక్షులుగా కే లక్ష్మి , కార్యదర్శిగా ఎస్ లత సహాయ కార్యదర్శిగా లక్ష్మీ ప్రసన్న జి సీత కోశాధికారిగా లక్ష్మీకాంతమ్మ మొత్తం 14 మందితో కమిటీ ఏర్పాటు చేశారు.



మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

వైద్యసేవలపై సమీక్ష

ప్రజాశక్తి -గుడ్లూరు : అందరికీ అందుబాటులో వైద్యసేవలందించేందుకు వైద్య సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పద్మజ సూచించారు. గుడ్లూరు లోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆమె మంగళవారం సందర్శించారు ఆశా వర్కర్లు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహిం చారు. ఈనెల 12వ తేదీ 19 ఏళ్ల వయసు ఉన్న వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. వైద్యాధికారిణి డాక్టర్ సాయి ప్రియాంక అరణ్య రెడ్డి ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ పద్మజ

ఆశా వర్కర్లకు అవగాహన

ప్రజాశక్తి - సైదాపురం :సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో మంగళశారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశాలకు వ్యాధి నిరోధక టీ కాలు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలపై వివరించారు. 12న డి వార్మింగ్ డే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. పాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సొరకాయల శెట్టి, హెల్త్ సూపర్వైజర్లు పద్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులతో కరేడు ఉద్యమాన్ని ఆపలేరు..

నాయకులను భేషరతుగా విడుదల చేయాలి -సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు :అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఉలవపాడు మండలం, కరేడు గ్రామంలో భూసేకరణకు విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేసుకోవాలంటూ రైతులు, ప్రజలు తమ "ప్రాణాలైన వదులుకుంటాం.. కాని ఒక్క సెంటు భూమి అయినా ఇచ్చేది లేదు" అని గ్రామ సభలో ఏక వాఖ్య తీర్మానం చేసినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరేడు ప్రాంత రైతాంగాన్ని కలిసి వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలియజేసేందుకు వెళ్లిన సిపిఎం నాయకులు, వ్యకాస జిల్లా కార్యదర్శి ఎం. పుల్లయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, స్థానిక సిపిఎం నాయకులు కుమార్‌లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వ ఒత్తిళ్లకుపోలీసు యంత్రాంగం తలొగ్గి ఆ ప్రాంత రైతాంగంపై , మహిళలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి భయాందోళనలకు గురిచేయడం వల్ల ప్రజా ఉద్యమాన్ని నిలువరించలేరన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ దాదాపుగా నాలుగు వారాలుగా కరేడు ప్రాంత రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారన్నారు. ఈ పోరాటం తారా స్థాయికి చేరుకోనే విధంగా చేయడమే కాకుండా ప్రజాస్వామ్య హక్కులను కాలరాసి ప్రభుత్వం ఏదైతే అనుకున్నదో దానిని అమలు చేసేందుకు కరేడు ప్రాంతంలో రకరకాల కుట్రలు చోటు చేసుకుంటున్నాయన్నారు. గ్రామ సభలో ఆ ప్రాంత ప్రజలు , రైతులు ఏక వచన తీర్మానం చేశారని,ఏది ఏమైనా సరే వారి నుంచి బలవంతంగా అగీకారం తీసుకోవలన్న ఆలోచనతో ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఈ ఉద్యమానికి ప్రధానంగా నిలిచిన మరో వ్యక్తి ఉలవపాడు, రాజుపాలెం ప్రాంతంలో ఓ డాబా వద్ద భోజనం చేస్తున్న సమయంలో తొమ్మిది మంది పోలీసులు మఫ్టీలో వెళ్లి జనవరి నెలలో కేసు నమోదు అయినట్లు పేర్కొంటూ బలవంతంగా తీసుకెళ్లారన్నారు. అరెస్టు చేసిన వారిని పరామర్శించేందుకు వెళ్ళిన వ్యవసాయ, రైతు సంఘం నాయకులను అక్రమం గా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ విధంగా ప్రజలను భయాందోళనలకు గురిచేసి ఉద్యమాన్ని నీరుకార్చలేరన్నారు. ప్రజా సంఘ నాయకులు ,ప్రజాతంత్రవాదులు , ప్రతిపక్ష పార్టీల హక్కులను కాలరాయొద్దన్నారు. పోలీసు 30 యాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మాదల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

అజిత్‌కుమార్‌రెడ్డికి వైసిపితో సంబంధం లేదు..

మీడియా సమావేశంలో పార్టీ నాయకులు స్పష్టం - టిడిపి విజయానికి కృషి చేశారని వెల్లడి

ప్రజాశక్తి-కందుకూరు

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన నల్లపురెడ్డి అజిత్ కుమార్ రెడ్డికి, వైసిపికి ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. కందుకూరు వైసిపి కార్యలయంలో మంగళవారం వైసిపి నాయకులు మాట్లాడారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితులైన అజిత్‌రెడ్డి గత సాధారణ ఎన్నికల నుంచి వైసిపికి దూరంగా ఉంటూ వస్తున్నారన్నారు. అధిష్టానం ఆశీస్సులతో కందుకూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన బుర్రా మధుసూదన్ యాదవ్ ఇప్పటివరకు అజిత్ రెడ్డి కలిసిన దాఖాలు లేనేలేవు అన్నారు. ఈ ఏడాది కాలంగా జరుగుతున్న పార్టీ కార్యక్రమాలలో పాల్గొన లేదన్నది వాస్తవమన్నారు. గత సాధారణ ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా పనిచేసిన వక్తి అజిత్ కుమార్ రెడ్డి. తన అనుచరులను బహిరంగంగా ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తరపున ఇంటింటికి పంపి ప్రచారం చేయించి ఓట్లు వేయించాడన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ ఎంపీ వేమిరెడ్డి ముఖ్య అనుచరుడుగా చలామణి అవుతున్నాడన్నారు. టిడిపి గెలుపు కోసం బహిరంగంగా పనిచేసిన ఎర్రచందనం నిందితులైన అజిత్ రెడ్డిని వైసిపి మెడకు చుట్టేందుకు కొన్ని మీడియాలు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయన్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెలిచెర్ల ధనకోటి, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర నాథరెడ్డి, నియోజకవర్గం యువజన అధ్యక్షులు మద్దసాని నవీన్ కష్ణ యాదవ్, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు కాపులూరి మధుసూదన్, సీనియర్ నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఆలూరి మధుబాబు ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ఇనుప ఖనిజ నిక్షపాలను జిందాల్ కంపెనీకి ఇవ్వొద్దు..

ప్రభుత్వమే వెలికితీయాలి -సిపిఎం, సిపిఐ డిమాండ్

పజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాలలో లభ్యమయ్యే ఐరన్ ఓర్ ఖనిజాలను జిందాల్ స్టీల్ కంపెనీకి ఇవ్వకూడదని సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఐరన్ ఓర్ ఖనిజ నిక్షేపాలను వెలికి తీసి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి తరలించాలని వారు డిమాండ్ చేశారు. లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లోని ఐరన్ ఓర్ భూములను సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు,సిపిఎం పోకూరు శాఖ కార్యదర్శి దు వ్వూరు జాన్, సీపీఐ కందుకూరు నియోజక కార్యదర్శి బూసి సురేష్,శాఖా కార్య దర్శి నత్తా రామారావు సందర్శించారు. అనంతరం యర్రారెడ్డి పాలెంలో రైతులతో మాట్లాడారు. జంగిటి హనుమంతరావు, తుడుం చిన రంగయ్య మాట్లాడుతూ తమ భూములలో మిషన్లు పెట్టి శాంపిల్స్ తీసుకుంటున్నారని, తాము భయాందోళనలో ఉన్నామన్నారు. 50 ఏళ్ల నుంచి గేదెలను మేపుతూ జీవిస్తున్నామని, రూ. 75లక్షలు ఖర్చు పెట్టి ఇల్లు కట్టుకున్నానని అది పోతే తమకు మరణమే గతి అంటూ జె.హనుమంతరావు ఆవేదనతో తెలిపారు. తమ భూములు, ఇండ్లను తాము వదలుకునే ప్రసక్తేలేదని తెలిపారు. కందుకూరు నియోజక వర్గం లో తూర్పు సముద్ర తీరాన ఇండోసోల్ సోలార్ కంపెనీకి, పశ్చిమ ప్రాంతం, జిందాల్ కంపెనీకి, భూములు, ఇండ్లను ధారాదత్తం చేయడానికి, ప్రభుత్వం పూనుకుంటుందని, ప్రజా వ్యతిరేక, కార్పో రెట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమా లు చేపడతారని జి వెంకటేశ్వర్లు, , బూసి సురేష్ తెలిపారు. వారి వెంట రైతులు వి రామకష్ణారెడ్డి హను మంతరావు,వుట్లపల్లి లక్ష్మీనారాయణ ,మాలకొండ రావు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న సిపిఎం సిపిఐ నాయకులు


ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజ చేతులు మీదుగా దివ్యాంగునికి బ్యాటరీ ట్రై సైకిల్ మంగళవారం పంపిణీ చేశారు.కందుకూరు దివ్యాంగ సేవా కేంద్రం ద్వారా జిల్లెళ్ళమూడి గ్రామమునకు చెందిన దివ్యాంగుడికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కందుకూరులో చన్నా రామాంజనేయులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో చన్నా వెంకట రామాంజనేయులు, మువ్వల సతీష్, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,గుర్రం అల్లూరయ్య, కోట నరసింహ, బొగ్గవరపు ప్రసాద్, ఇస్కాల సురేంద్ర, రంగనాయకులు గుప్తా ఉన్నారు.



మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- ఉలవపాడు : గత సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు తెలియజేయాలని వైస్ ఎంపిపి సయ్యద్.ఫజల్ అధికారులను నిలదీశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం ఎంపిపివాయాల మస్తానమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు మాట్లాడుతుండగా వైస్ ఎంపీపి ఫజల్ స్పందించారు. ప్రతి సమావేశంలో ప్రశ్నలు లేవనెత్తితో సరైన సమాధానం రావడం లేదన్నారు. సిడిపిఓ మాధవి మాట్లాడుతుండగా ఎంపిటిసిలు తమ ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు లేక వెలవెలబోతున్నాయని చెప్పారు. జడ్పిటిసి పద్మావతి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేష్ ,కరేడు ఉలవపాడు వైద్యాధికారులు ఐశ్వర్య, అనిల్ కుమార్, రసూల్ బాషా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ గౌస్ బాషా ,ఏపీవో అబ్దుల్లా మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, ఉలవపాడు సర్పంచి మానికల నాగలక్ష్మి, ఎంపీటీసీలు రాధమ్మ, ఫైజని, ఎలమందమ్మ ఉన్నారు.



25 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - నెల్లూరు సంక్షేమం :25 కేజీల గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులను నెల్లూరు రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. డిఎస్ఆర్పి జి. మురళీధర్ కేసు వివరాలు వెల్లడించారు. పట్టుబడ్డ నిందితులు భగీరథ (49), రాహుల్ కుమార్ (21). ఈ ఇద్దరిని రాజస్థాన్ వాసు లుగా గుర్తించారు. వారిద్దరూ పూరి నుండి చెన్నై వెళ్తూ నెల్లూరు రైల్వే స్టేషన్‌లో దిగారు. నెల్లూరు నుండి నవజీవన్ ఎక్స్ప్రెస్ ద్వారా గుజరాత్ వెళ్లడానికి సిద్ధమవుతుండగా వారి వద్ద ఉన్న బ్యాగులను రైల్వే ఏ డి ఈ ఎన్ నెల్లూరు గెస్ట్ అధికారి సమక్షంలో తనిఖీలు చేశారు. వారి వద్ద నుండి3 ప్యాకెట్లు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారుగా రూ. 5 లక్షల ఉంటుందని తెలిపారు. వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ఆధార్ కార్డులు, రైలు టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో పాల్గొన్న సిబ్బందినీ డిఎస్ఆర్పి జి. మురళీధర్ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

15నుంచి ఉచిత బస్సు ప్రయాణం



ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు15వ తేదీ నుండి ప్రారంభిస్తున్న మహిళల ఉచిత ప్రయాణం పథకం విజయవంతం చేయడానికి ప్రతిఒక్క ఆర్‌టిసి ఉద్యోగి కృషి చేయాలని ఏపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఆర్‌టిసి గ్యారేజ్‌లో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జులై మాసంలో తమకు కేటాయించిన లక్ష్యాన్ని సాధించిన ముగ్గురు కండక్టర్లకు నగదు బహుమతులు అందజేశారు. 115 శాతం సాధించిన సిహెచ్ విజయకుమారి, 108 శాతం సాధించిన యం రాజశేఖర్, 105 శాతం సాధించిన కె.వి.శేషమ్మలకు డిపో మేనేజర్ నగదు బహుమతులు అందజేశారు. ప్రతి ఉద్యోగి వీరిని ఆదర్శంగా తీసుకుని సంస్థ ఆదాయం పెంపుదలకు కృషి చేయాలని, ఇద్దరు మహిళా కండక్టర్లు విజయకుమారి, శేషమ్మ, కేన్సర్ చికిత్స చేయించుకుంటూనే తన లక్ష్యాన్ని సాధించిన రాజశేఖర్‌లు ఆదర్శప్రాయులని ఆయన వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) యం కల్యాణ్, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యన్ఎస్ భాషా మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం.రామకృష్ణ, సెక్యూరిటీ సూపర్‌వైజర్ టి.శివశంకర ప్రసాద్, మెకానికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి కొడవలూరు : కొడవలూరు మండలం పిహెచ్‌సి పరిధిలోని ఆశా వర్కర్ల జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షురాలుగా సరిత, కార్యదర్శిగా ఇ.పద్మ, కె సుబ్బమ్మ కోశాధికారిగా మరికొంతమందితో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా తలారి నరసింహులను ఎన్నుకున్నారు.

బెజవాడ గోపాల్‌రెడ్డి ఆదర్శప్రాయుడు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : దివంగత నేత బెజవాడ గోపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం లో మంగళవారం బెజవాడ గోపాల్ రెడ్డి 118వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి చైర్మన్ మోర్ల సుప్రజ పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెజవాడ గోపాల్ రెడ్డి బుచ్చిరెడ్డిపాలెం ప్రాంత వాసి కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. గాంధీ సిద్ధాంతాలకు ఆయన ఆకర్షితులై ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని కొన్ని సంవత్సరాలపాటు జైలు జీవితం గడిపారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, కొన్నిలపల్లి చీర్ల ప్రసాద్, పుట్టా లక్ష్మీకాంతమ్మ, రాచూరి సత్యనారాయణ, ఎంవి శేషయ్య, శ్రీకాంత్‌రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కావలి : కావలి ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న 4 అంగన్‌వాడీ, 28 ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థుల దరఖాస్తు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి ప్రాజెక్ట్ సి.డి.పి.ఒ. సౌజన్య ప్రకటనలో పిలుపునిచ్చారు. కావలి ప్రాజెక్ట్ పరిధిలోని బుడమగుంట బి.సి. కేంద్రంలోని ఒ.సి. పోస్ట్, రూరల్ మండలం తుమ్మలపెంట పి.పి. 2లో బి. సి.ఎ. అల్లూరు మండలంలోని బీరంగుంట2 కేంద్రంలో ఎస్.సి. కేటగిరి, బోగోలు మండలంలోని సి.ఆర్.పాలెం. మెయిన్‌లో బి.సి. బి. అభ్యర్థులు అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు పంపుకోవాలని కోరారు. అదేవిధంగా అల్లూరు మండలంలోని పట్టపు పాలెం 2లో బి.సి.ఎ. కేటగిరి, మోపూర్ -2 లో ఒ.సి., అల్లూరు జి.పి.లో ఎస్. టి., పురిణి కొత్తపాలెంలో బి. సి. ఎ., ఆర్.ఓ.ఆర్. కాలనీలో ఎస్.టి., అల్లూరు -1లోఎస్.సి. కి 3 పోస్టులు, ఇందుపూరు ఎస్.సి.బి.లో ఎస్.సి. 2 అంగన్‌వాడీ వర్కర్ల పోస్టులకు దరఖాస్తులు పంపాలని కోరారు. బోగోలు మండలం రామస్వామిపాలెం -2లో ఎస్.టి., నాగులవరం ఎస్.టి.లో ఎస్. టి. అభ్యర్థి, కప్పరాళ్ల తిప్ప -2 లో ఎస్. టి., కమ్మపాలెం -2లో ఎస్. సి.2 పోస్టులకు, పాత బిట్రగుంట -1లో బి. సి.బి., సి.ఆర్. పాలెం హరిజనవాడలో ఒ. సి., బేతనపల్లిపేటలో ఎస్.సి. 2 పోస్టులకు, కప్పరాళ్ల తిప్ప -1 లో ఎస్. టి., పోస్టులకు అప్లై చేయాలన్నారు. దగదర్తి మండలం పెద్దపుత్తేడు-2 లో ఒ.సి.,చౌట పుత్తేడులో బి.సి. డి., పెద్ద పుత్తేడు-1లో ఎస్. సి.3 పోస్టులు, కాట్రాయపాడు- మెయిన్ లో ఒ. సి., అంగన్ వాడి హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కావలి రూరల్ మండలం ముసునూరు దిన్నె -ఎస్.సి.లో 3 ఎస్. సి. పోస్టులకు, మొండిదిన్నె పాలెం -2లో 3 ఎస్. సి. పోస్టులకు, లక్ష్మీపురం లో బి. సి. ఎ., లింగం గుంటలో 3 ఎస్. సి. పోస్టులకు, అన్నగారిపాలెం ఎస్. సి. కేంద్రంలో 3 పోస్టులకు, హరిజనపాలెంలో 3ఎస్.సి., కావలి అర్బన్ 10 వార్డులో 3 ఎస్. సి. అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు పంపుకోవాలని సి.డి.పి.ఒ. తెలిపారు. అభ్యర్థులు 1-07-2025 తేదీ నాటికి, 21 సం. నిండి, 35 సం. వయసు లోపల వారు, 10 వ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. స్థానిక వివాహిత మహిళ అయి ఉండాలన్నారు. ఎస్. సి., ఎస్. టి. హాబిటేషన్స్ లోనిపోస్టులకు ఎ కులము నిర్ణయించబడిందో సదరు కులం వారు మాత్రమే అర్హులన్నారు. 21 సం.లు. వయసు నిండినవారు లేని ప్రాంతంలో 18 సం.లు. నిండిన వారు అర్హులని, అర్హత గలవారు వెంటనే సిడిపిఒ, కావలి అడ్రస్ కు దరఖాస్తులు పంపుకోవాలని సి.డి.పి.ఒ.సౌజన్య పిలుపు నిచ్చారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : వరికుంటపాడు, వింజమూరు, కలిగిరి, ఉదయగిరి మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ ఎస్.సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెదుసుపల్లి, నర్రవాడ ఎస్‌సి అంగన్‌వాడీ కేంద్రాలకు కార్యకర్త పోస్టు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఎస్ఆర్‌పురం బెస్త కాలనీ, హరిజనవాడ, గుండెపల్లి, రాంపల్లి ఎస్‌సి కాలనీ, నెమళ్లదిన్నె, పాలంగారిపల్లి, ఉదయగిరి ఎస్‌సి కాలనీ, సినిమా హాల్ సెంటర్, పెద్దిరెడ్డిపల్లి మెయిన్, అండ్రావారి పల్లి హెల్పర్ పోస్టులు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లిలో ఒక అంగన్‌వాడీ పోస్టు ఖాళీగా ఉందన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త, హెల్పర్ పోస్టుల దరఖాస్తు చేసుకునేవారు పదవ తరగతి పాస్ అయి ఉండాలన్నారు. 01.07.25 నాటికి 35 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ముఖ్యంగా 10వ తరగతి పాస్ అయ్యి ఉండి స్థానికులై ఉండాలన్నారు. ఎస్‌సి ఎస్‌టి కులస్తులు హెల్పర్ పోస్టులకు పదవ తరగతి లేకున్నా 8వ తరగతి సరిపోవు ఉందన్నారు. ఆసక్తి గలవారు 26వ తేదీ లోగా సిడిపిఒ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి మండలాల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాల పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఇన్‌ఛార్జ్ సిడిపిఒ ఉమా తెలిపారు. కోవూరు ప్రాజెక్ట్ పరిధిలో రెండు అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు, 16 ఆయా పోస్టులకు 26వ తేదీలోగా అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా పదవ తరగతి పాసై ఉండాలని జులై 1 2025 నాటికి 35 సంవత్సరాలు లోపు వయస్సు ఉండాలన్నారు. ముఖ్యంగా స్థానికంగా వివాహిత మహిళ అయి ఉండాలన్నారు. పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జరుగుతుందన్నారు. బుచ్చి మండలంలో 1 అంగన్‌వాడీ కార్యకర్త, 3 ఆయా పోస్టులు, కొడవలూరు మండలంలో 1 అంగన్‌వాడీ కార్యకర్త, 4 ఆయా పోస్టులు, కోవూరు మండలంలో 7 ఆయా పోస్టులు, విడవలూరు మండలంలో 2 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'ఉపాధి' కూలీల హాజరు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు : ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలంతా ఆగస్టు 10వ తేదీ నుంచి వచ్చిన మార్పుల కారణంగా ఎన్ఎంఎంఎస్ యాప్‌ ద్వారా హాజరు నమోదు చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డ్వామా ఏపిడి మృదుల అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు డ్వామా సబ్ డివిజన్ మండలాలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు, టిఎలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డ్వామా ఏపిడి శంకర్ నారాయణ, టిఏటి శ్రీనివాసులు, పలు ఈ శిక్షణలో డ్వామా పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన వారు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : ముక్కు పచ్చలారని యువత డ్రగ్స్ బారిన పడి తమ భావి భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని ఎస్ఐ రంగనాథ్ గౌడ్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్లో ఉన్న వైఅర్ అండ్ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో మంగళవారం డిగ్రీ యువతకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదనరావులు పలు సూచనలు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-దుత్తలూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులందరికీ సమానంగా సంక్షేమ పథకాలను అందజేస్తుందని 122వ బూత్ కన్వీనర్ ఏలూరి హనుమంతు నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ కన్వీనర్ యనమల నవీన్ కుమార్ తెలిపారు. మండల కన్వీనర్ పేలపూడి వెంకటరత్నం పిలుపుమేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దుత్తలూరు పంచాయతీలోని కమ్మవారి పాలెం, ఎస్ కాలనీ గ్రామంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి తెలియజేశారు. కార్యక్రమంలో దుత్తలూరు విజయ డెయిరీ డైరెక్టర్, టిడిపి మాజీ మండల కన్వీనర్ వేలూరి అంజయ్య నాయుడు, వయ్యాపు ప్రవీణ్ నాయుడు, గుర్రం వెంకటేశ్వర్లు, వయ్యాపు నరసయ్య నాయుడు, వయ్యాపు రాంబాబు నాయుడు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా నిరసన ధర్నాలు



బుచ్చిలో..



సౌత్‌మోపూరు వద్ద..



కావలిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల వినియోగదారులు భవిష్యత్తులో తీవ్ర నష్టాలను చూడవలసి వస్తుందని జిల్లా రైతుసంఘం అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలోని సబ్ స్టేషన్ వద్ద పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు నిరసనలు చేపట్టి ధర్నా నిర్వహించగా ముఖ్య అతిథిగా పులిగండ్ల శ్రీరాములు పాల్గొని స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సబ్ స్టేషన్ ఏఈకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లను ఆదాని కంపెనీ తయారు చేసి ప్రజలపై భారం మోపి లాభాలు పొందుతారన్నారు. ఎన్నికల సమయంలో స్మార్ట్‌మీటర్లు బిగిస్తే పగలగొట్టండి ఏం జరిగినా.. తాను చూసుకుంటానని నారా లోకేష్ భరోసా ఇచ్చారని, ఇప్పుడు ఆయనే ముందుకు వచ్చి వాటికి అనుమతులను ఇవ్వడం హాస్యంగా ఉందన్నారు. ప్రజలే స్మార్ట్ మీటర్లను ఏర్పాటును వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, ఎస్ కే జానీబాషా జిల్లా అవాజ్ ఉపాధ్యక్షులు, ఎస్కే మునీర్ అహ్మద్ ఆవాజ్ మండల కార్యదర్శి, గరికపాటి సురేష్, సిపిఎం మండల సభ్యులు, రైతులు, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ ప్రయివేటీకరణలో భాగంగా విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సౌత్ మోపూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ రైతులకు గృహ వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి టెండర్లు పిలిచి అదానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నారని తెలిపారు. అనంతరం సబ్ స్టేషన్ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ సభ్యులు యంవి.రమణ జానా లక్ష్మి ప్రసాదు, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, ఎస్కే అబ్దుల్లా, గడ్డం వెంకటేశ్వర్లు, బాలు ఆదిశేషయ్య, పేర తూరు నాగరాజు, మనోజ్, పసల వెంకట రమణయ్య, కోటపూడి సుబ్రహ్మణ్యం, గంగాల వెంకటరమణయ్య, జడ వెంకటేశ్వర్లు, బద్దిపూడి వెంకట సుబ్బయ్య, మరిమేసి కామాక్షయ్య, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర వామపక్ష పార్టీల పిలుపు మేరకు స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించవద్దని, ట్రూ అప్ ఛార్జీల పేరుతో పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని కోరుతూ మంగళవారం కావలి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వద్ద వామపక్షపార్టీలు ధర్నా నిర్వహించారు. అనంతరం కె.ఎస్. బెనర్జీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ పార్టీ నాయకులు పసుపులేటి పెంచలయ్య, డి దర్గాబాబు, ఎల్ లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీలతో పెంచిన కరెంటు ఛార్జీలను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి. మధుసూదన రావు, మేడ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు పి.తిరుపాలు, సిపిఐ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్ నరసింహారెడ్డి, స్త్రీ విముక్తి సంఘటన నాయకులు ఎల్.శ్యామల, వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ విద్యుత్ మీటర్ల బిగింపును రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. విద్యుత్ ఎఇ సకాలంలో డ్యూటీకి హాజరుకాకపోవడంతో నిరసనగా విద్యుత్ ఏఈ ఖాళీ కుర్చీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ వివిధ రకాల పేర్లతో అదనపు కరెంట్ బిల్లులతో మోసపోతున్నారని వాటిని రద్దు చేసి కరెంట్ ఛార్జీలు తగ్గించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు విద్యుత్ భారాలు తప్ప వినియోగదారులకు ఎలాంటి లాభం ఉండదన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, జక్రయ్య, కనగాల శీను, వెంకటేష్, నరసింహులు, మీరా మొహిద్దిన్, గౌస్‌బాషా, ఇఫ్తిఖర్, బాబు, రవి, రాజయ్య పాల్గొన్నారు.



ముత్తుకూరులో..

ప్రజాశక్తి-ముత్తుకూరు : సామాన్యులకు భారాలుగా మారబోతున్న అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ముత్తుకూరు సబ్ స్టేషన్, పంటపాలెం సబ్‌స్టేషన్‌లలో సిపిఎం శాఖల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమాల్లో పాల్గొన్న వారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, మండల కమిటీ సభ్యులు దుంపల ఏడుకొండలు, షేక్ మస్తాన్‌సా, పంటపాలెం శాఖ కార్యదర్శి దిలీప్, సభ్యులు పి రంగయ్య, శేషయ్య, విజయ్‌కుమార్, మేకల ఏడుకొండలు, బి శ్రీనివాసులు, బి సురేష్, డి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతుసంఘాల నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కరేడు భూసేకరణను వ్యతిరేకిస్తున్న రైతులను పరామర్శించేందుకు వెళ్లిన రైతు సంఘం నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఎపి రైతుసంఘం నాయకులు పేర్కొన్నారు. కరేడు భూసేకరణ సందర్భంగా గ్రామంలోని రామకృష్ణాపురంలో అధికారులు చుట్టు చప్పుడు కాకుండా ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వే సందర్భంగా గ్రామంలో ఉన్న ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్యను ఉలవపాడు పోలీసులు గ్రామంలో సెక్షన్ 30 అమలులో ఉందని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టారన్నారు. రైతులను పరామర్శించడం కూడా దేశంలో నేరంగా పరిగణించడం దారుణమన్నారు. బలవంతపు భూసేకరణ ఆపాలని, పంటలు పండించే భూములను ఇతర అవసరాలకు ఉపయోగించడం భూసేకర చట్టం లేదని, మూడు పంటలు పండే భూములను తీసుకోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, వెంటనే భూసేకరణ నిలిపివేయాలని, పోలీసు నిర్బంధం నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

ఎంపిటిసి స్థానం టిడిపి కైవసం

ప్రజాశక్తి-విడవలూరు

విడవలూరు బిట్-1 ఎంపిటిసిగా టిడిపి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది క్రితం ఎంపిటిసి భవానమ్మ మృతితో ఎంపిటిసి ఎన్నికను నిర్వహించారు. టిడిపికి చెందిన చలంచర్ల కామేశ్వరమ్మతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థిని కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించుకోవడంతో రిటర్నింగ్ అధికారులు బి.మోహన్ రావు, సూర్యకుమార్ కామేశ్వరమ్మ ఏకగ్రీవ ఎన్నికను ధృవీకరిస్తూ డిక్లరేషన్ ఫారం అందజేశారు.



అడ్డుగోడ తొలగింపుపై పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి పెద్ద దర్గా నుండి చిన్న దర్గాలు, ముస్లిం శ్మశాన వాటికకు వెళ్లే అడ్డుగోడ తొలగించి, స్థానికులు భక్తుల సౌకర్యం కోసం ఆ మార్గాన్ని, పునరుద్ధరించాలని స్థానిక మైనారిటీ సోదరులు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్‌కు విన్నవించడంతో 1వ తేదీ శుక్రవారం వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ పరిశీలించారు. అడ్డుగోడ తొలగింపు వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పూర్తి నివేదిక ఇవ్వాలని, కసుమూరు దర్గా ఇఒ షేక్ షరీఫ్‌ను ఆదేశించడంతో ఆయన మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని గోడను పరిశీలించారు. స్థానికంగా దానిపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు స్థానికులు భక్తుల అవస్థలను పరిశీలన అధికారి నమోదు చేసుకున్నారు. ధార్మిక ప్రదేశాల మధ్య ఉన్న అనుసంధాన మార్గాన్ని చైర్మన్ సూచనలతో త్వరలో తొలగిస్తామని పరిశీలన అధికారి షేక్ షరీఫ్ తెలిపారు. అలాగే ఈ దర్గాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు వక్ఫ్ బోర్డు చైర్మన్ కంకణం కట్టుకొని ఉన్నారని, 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, దర్గాలో ప్రస్తుతం ఉన్న పాత కట్టడాలను తొలగించి వాటి స్థానంలో నూతన భక్తుల వసతి గృహాలు, షాపింగ్ కాంప్లెక్స్, టాయిలెట్స్ మద్రాసాతోపాటు నూతనంగా డిజిటల్ మ్యాపింగ్ చేసేందుకు చైర్మన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి భర్త మైనారిటీ నాయకుడు షేక్.జిలాని భాషా, టిడిపి మండల కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్.రహమత్ నవాజ్, దర్గా సిబ్బంది, మైనారిటీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్ష కేంద్రాలకు మంజూరైన నిధులెంత..?



ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో భూసార పరీక్ష కేంద్రాలకు మంజూరయిన నిధుల వివరాలు తెలపాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం లోక్‌సభలో ఈ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. రాష్ట్రంలో 50 స్టాటిక్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 13 మొబైల్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 1350 మినీ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 16 గ్రామ స్థాయి ల్యాబ్‌లు ఉన్నాయన్నది నిజమేనా అని వివరాలు కోరారు. ల్యాబ్‌లకు మంజూరు చేయబడిన నిధుల వివరాలు ఆరా తీశారు. పరీక్ష కేంద్రాల్లో చాలా వరకు పనిచేయడం లేదని, వాటి పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు కోరారు. ఈ మేరకు ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ సమాధానం ఇచ్చారు.



పాఠశాలలో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : వెంగళరావునగర్ మెయిన్ పాఠశాలను ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యాభ్యాసనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు కనీసం ఒక అరగంట అయినా స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థులచే లైబ్రరీ పుస్తకాలు ఫిక్టోరియల్ డిక్షనరీలు చదివించాలని సూచించారు. విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్ బుక్స్ హోంవర్క్ బుక్స్ ఎప్పటికప్పుడు కరెక్షన్ చేస్తూ ఉండాలని తెలిపారు. అనంతరం పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాద్ రాజు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనిభారం పెంచే యాప్ ఫోన్‌లు వద్దు..

ప్రజాశక్తి - ఉదయగిరి

అంగన్‌వాడీ వర్కర్‌లను మానసిక వేదనకు గురి చేస్తున్న యాప్‌లను తొలగించి మొరాయిస్తున్న 3జి సెల్ ఫోన్‌లు వద్దంటూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సిడిపిఒ కార్యాలయ ఎదుట వారు నిరసన తెలిపి మాట్లాడుతూ పనిచేయని ఫోన్లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పనిచేయని 3జి ఫోన్లను సిడిపిఒ కార్యాలయంలో అప్పగిస్తున్నామని ఇకనుండి మాన్యువల్ రికార్డులను ఉపయోగిస్తామన్నారు. యాప్‌లను రద్దు చేయడంతో పాటు పనిభారం తగ్గించి అంగన్‌వాడీలకు 5జి సెల్ ఫోన్ లేక ట్యాబ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 4 గంటలకు మొత్తం ఆన్‌లైన్ వర్క్ అవ్వకుండా ఉంటే అంగన్‌వాడీలకు అధికారుల నుండి మెమోలు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. యాప్‌లు పని చేయక, రిపోర్ట్ ఆన్‌లైన్ చేయలేక, అంగన్‌వాడీలు ప్రతిరోజూ నరకం చూస్తూ మానసిక ఆందోళన చెందుతూ అనారోగ్యాలకు గురవుతున్నారు. టెక్నాలజీ వల్ల పనిభారం తగ్గకా 3జి ఫోన్ వలన పనిభారం పెరిగిపోతుందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. లేక తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న రూ.18 వేల గౌరవేతం అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల ఆదిలక్ష్మి, హుస్సేన్ బి.రమా, రత్నకుమారి, డి.పి.కుమారి, శ్రీదేవి కళావతి, తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఎంఇఒ టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావునగర్‌లో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు షేక్ నూర్జహాన్ ఉపాధ్యాయులు కేసి మాలకొండయ్య, డి. వెంగళరావు, ఎల్ వి ఎస్ భగవాన్ శాస్త్రి, ఎస్.కె షబానానిగాహత్, ఎస్.కె రఫీ కు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ బదిలీలు అనేవి సర్వసాధారణమని ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు వెళ్లేటప్పుడు సహోపాధ్యాయులు విద్యార్థులను వదిలి వెళుతున్నామని కొంత బాధగా ఉంటుందన్నారు. పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి షేక్.నూర్జహాన్ ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామస్తులు గడ్డం నాగార్జునను ఎంఇఒ అభినందించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లును పాఠశాల సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బలవంతపు భూసేకరణ ఆపాలి

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం ఆనెమడుగు గ్రామంలో బలవంత భూ సేకరణ బిపిసిఎల్ కంపెనీకి చేస్తున్నారు. దాంట్లో భాగంగా మంగళవారం భూసేకరణకు అవార్డు ప్రకటించే దానికి నోటీసులు జారీ చేస్తే, దానికి హాజరు కమ్మని, అక్కడ ప్రజలను కోరారు. ఆ సబ్ కలెక్టర్ అర్జీ దారులతో మాట్లాడినారు. అర్జీదారులు మేము బలవంత భూసేకరణకు బిపిసిఎల్ కంపెనీకి భూములు ఇవ్వము అని కరాఖండిగా చెప్పడం జరిగింది. ఆ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు భూములు బలవంతంగా బిపిసిఎల్ కంపెనీకి తీసుకోవద్దని, కోరుతూ కావలి సబ్ కలెక్టర్ కె.రాజశేఖర్‌కు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జయరామిరెడ్డి, వెంకట్రావు, రవీంద్ర, మాధవరావు, అదే రకంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, కావలి మండల కార్యదర్శి రాధాకృష్ణయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూములు ఇస్తే తమ బతుకు పోతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు తీసుకోవద్దని వారు సబ్ కలెక్టర్ ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు.

ఆరోగ్యకేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ ఎస్‌కె ఖాదర్ వల్లీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అలాగే టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి కేసుల నోటిఫికేషన్ లక్ష్యాలను, క్షయ అనుమానితులను గుర్తించి వారికి వంద శాతం పరీక్షలు నిర్వహించి లక్ష్యాలను చేరుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రతిఒక్కరూ వారి పరిధిలోఉండే టీబీ కేసులను సందర్శించి చికిత్స పూర్తి అయ్యేవరకు గమనిస్తూ ఉండాలన్నారు. టీబీ ముక్తభారత్ జరుగు సర్వేను పూర్తి స్థాయిలో నిర్వహించి నివేదికలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట డాక్టర్ గోపినాథ్, సిహెచ్ఒ, డిపిసి విజయ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



ఆరోగ్య కేంద్రంలో పరిశీలిస్తున్న అడిషనల్ డిఎంహెచ్ఒ

రెండు కార్లు ఢీ

- వ్యక్తి మృతి

ప్రజాశక్తి వరికుంటపాడు

రెండు కార్లు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని భోగ్యంవారిపల్లి 565 జాతీయ రహదారిపై సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీశైలం నుంచి నెల్లూరుకి వస్తున్న కారు భోజనం చేసేందుకు తిమ్మారెడ్డిపల్లి వద్ద యూటర్న్ చేసుకుంటుండగా దుత్తలూరు నుంచి ఒంగోలుకు వెళ్తున్న కారు మరో కారును ఢీ కొట్టింది. ఈ ఘటనలో నెల్లూరు పద్మావతి సెంటర్‌కు చెందిన రాజేంద్ర (44) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి క్షతగాత్రులను నెల్లూరు ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఎం.రఘునాథ్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు బాడీని అప్పగించామని తెలిపారు.

ఆశా డే మీటింగ్

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జరిగిన ఆశా డే మీటింగ్‌కు కావలి డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ బ్రిజిత హాజరై అన్ని జాతీయ కార్యక్రమాలపై రివ్యూ చేశారు. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, క్షేత్ర స్థాయిలో ప్రతి సిబ్బంది సమయ పాలన పాటించాలని తెలియజేశారు. ఆగస్టు 12వ తేదీన మండలంలోని అన్ని స్కూల్స్‌లో ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రలను పిల్లందరికి మింగించాలని తెలియజేశారు.కార్యక్రమంలో కలిగిరి పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి, సిహెచ్ఒ ఎస్.సాయి లక్ష్మి , ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ :



ఎపియుడబ్ల్యుజె ఎపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆత్మకూరులో మంగళవారం ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోర్కెల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు ఆర్‌డిఒ భూమిరెడ్డి పావనికి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల అక్రిడేషన్స్, ఇంటి నివేశన స్థలాలు, జర్నలిస్టుల హెల్త్ కార్డ్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ తదితర సమస్యలను ఆర్‌డిఒకు వివరించారు. తనవంతుగా ఈ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపుతానని, ఇక్కడ ప్రెస్‌క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు తాను పరిశీలిస్తానని ఆర్‌డిఒ పావని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రమణారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, సిహెచ్ వి సుబ్బారావు, రహ్మత్ అలీ, ఆత్మకూరు పట్టణ, నియోజవర్గంలోని అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు :



కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కమిటీ పిలుపు మేరకు జర్నలిస్టుల కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎపియుడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శి నయీమ్ ఖాన్ ఆధ్వర్యంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ప్రభుత్వం కూఆ జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోర్కెలను ఆమోదించడం జరగలేదన్నారు. సమాజంలో జర్నలిస్టులుగా ఉన్న ప్రతి ఒక ఔరూ ఓటర్లే అని అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రభుత్వం తమ గురించి పట్టించుకోవడం లేదన్నారు. అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలతో పాటు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె పరిధిలోని కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు ఉన్నారు.



వేరుశనగ, సజ్జ పంటలు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు, పడమటి నాయుడు పల్లి గ్రామాలలోని వేరుశనగ, సజ్జ పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. జిల్లా ఆత్మ యాజ మాన్య సౌజన్యంతో ఉదయగిరి సహాయ వ్యవ సాయ సంచాలకులు జి.లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో పొదలకూరు వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి సీనియర్ శాస్త్రవేత్తలు సురేఖ, హసీనా భాను సందర్శించారు. వారివెంట మండల వ్యవసాయ అధికారి ఎన్ కవిత, మండల విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహాయకులు మల్లెం కొండయ్య, రైతులు పాల్గొన్నారు.